షాదీముబారక్ చెక్కుల పంపిణీ

ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం గోల్కొండ మండల పరిధిలో 77 మంది లబ్ధిదారులకు మంజూరైన షాదీముబారక్ చెక్కును ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు,నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, ఎంఐఎం కార్పొరేటర్‌ల ప్రతినిధులు మహ్మద్ హరూన్ ఫర్హాన్, వజీ ఉజ్జమాసిద్ధికీ, అమీర్‌తో కలిసి అందించారు. – మెహిదీపట్నం, మార్చి 11

రైల్వే రూరల్ డీఎస్పీగా శ్రీనివాస్‌రావు

కాచిగూడ,మార్చి 11: సికింద్రాబాద్ రూరల్ సబ్ డివిజన్ డీఎస్పీగా 1998 బ్యాచ్‌కు చెందిన శ్రీనివాస్‌రావు బాధ్యతలు చేపట్టారు. ఖాజీపేట రైల్వే పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రావు బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రైల్వే ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తాం

చిక్కడపల్లి, మార్చి 11: గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ అన్నారు. సోమవారం కార్పొరేటర్ పాఠశాలను సందర్శించి మాట్లాడారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ చొరవతో రూ.5లక్షలతో తాగునీటి ఆర్‌ఓ ప్లాంట్ త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. దీంతోపాటు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ కోకన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

- మహాత్మానగర్‌లో రూ.26లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం
- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

భోలక్‌పూర్ డివిజన్ మహాత్మానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, మార్చి11: సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని మహాత్మానగర్‌లో రూ.26 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ గౌసొద్దీన్ తహాతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గోపాల్ మాట్లాడుతూ..అధ్వానంగా ఉన్న రోడ్లను ఆధునీకరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామన్నారు. భోలక్‌పూర్‌లో ఇప్పటికే కోట్లాది రూపాయలతో డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులు, సీసీ రోడ్లతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పండరీనాథ్ అనారోగ్యానికి గురికావడంతో వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ అలీ, నాయకుడు రహీం, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

దోమలగూడ ఈశ్వరమ్మబాడలో పాదయాత్ర

బస్తీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం కవాడిగూడ డివిజన్‌లోని దోమలగూడలోని ఈశ్వరమ్మబాడలో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించి బస్తీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈశ్వరమ్మబాడలో డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్‌ల వల్ల నిత్యం డ్రైనేజీ పొంగిపొర్లడం, నల్లాల్లో కలుషిత నీటి సరఫరా అవుతుందని, దీని వల్ల ఇబ్బందులు పడుతున్నామని, శ్మశానవాటిక వల్ల పాములు వస్తున్నాయని స్థానికులు వాపోయారు. స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, పురాతన ఇనుప స్తంభాలను తొలగించి నూతనంగా సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేసిన తరువాతనే నూతన సీసీ రోడ్లు వేయాలని ఈశ్వరమ్మబాడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల కుమార్, చైర్మన్ జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేశ్ గౌడ్, ఓరుగంటి సంతోష్, కృష్ణ, చింతల హరీశ్, మహేందర్, రాకేష్, రాజులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. అదే విధంగా సూరజ్‌నగర్‌లో హుస్సేన్‌సాగర్ మూసీ నాలా నిర్మాణ పనులను సందర్శించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ, కవాడిగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్, ఎన్‌డీ సాయికృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పానుగంటి ప్రభాకర్, సంతోష్, లడ్డు, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, జీహెచ్ఎంసీ డీఈ సన్ని ఏఈ సుభాశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్, జల మండలి డీజీఎం కార్తిక్ రెడ్డి, సెక్షన్ మేనేజర్ శ్రీధర్, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

వరద నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

ముషీరాబాద్, మార్చి11: నాలా పరివాహక ప్రాంతాల్లో వరద నీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. సోమవారం అడిక్‌మెట్ డివిజన్ దీన్‌దయాల్‌నగర్‌లో నాలా ప్రహరీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సర్కిల్–15 డిప్యూటీ ఈఈ సన్నీ, బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, శ్రీనివాస్‌రెడ్డి, కె.సురేందర్, సయ్యద్ అస్లాం, శ్యామ్‌సుందర్, మహ్మద్ ఖదీర్, గురుదీప్ సింగ్, బల్వంత్, మీడియా సెల్ ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేత

చిక్కడపల్లి, మార్చి 11: హిమాయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రాంనగర్ డివిజన్, కవాడిగూడ, గాంధీనగర్ డివిజన్లకు సంబంధించిన కల్యాణలక్ష్మి 4 చెక్కులు, షాదీముబారక్ 16 చెక్కులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రఘు విష్ణు, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, గాంధీనగర్, కవాడిగూడ డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం ప్రజలతో ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ డివిజన్ల ప్రజలు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌కు వినతిపత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. – మెహిదీపట్నం, మార్చి 11

అంకిత భావంతో పని చేసినప్పుడే గుర్తింపు

విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసినప్పుడే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని కాచిగూడ డివిజన్ ఏసీపీ వి.రఘు అన్నారు. కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన 2002 బ్యాచ్‌కు చెందిన రామలక్ష్మణరాజు కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయిన సందర్భంగా కాచిగూడ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడ్మిన్ ఎస్సై మేఘన, ఎస్సైలు డి.సుభాశ్, పి.రవికుమార్, హెచ్.నరేశ్, మహాంకాళితో పాటు ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్స్, సిబ్బంది రామలక్ష్మణరాజు దంపతులను అభినందించారు. – కాచిగూడ,మార్చి 11

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

రాష్ట్ర లెప్రసీ విభాగం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు

సుల్తాన్‌బజార్,మార్చి 11: కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ కృషి చేయాలని రాష్ట్ర లెప్రసీ విభాగం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు అన్నారు. సోమవారం కోఠిలోని ఆర్ఎఫ్‌పీటీసీ యూపీహెచ్‌సీ ఆవరణలో లెప్రసీ కేస్ డిటెక్షణ్ క్యాంపెయిన్(ఎల్‌సీడీసీ)అవగాహన ర్యాలీని అడిషనల్ డీఎంహెచ్‌వో(ఎయిడ్స్ అండ్ లెప్రసీ)డాక్టర్ నిర్మల ప్రభావతి, కింగ్‌కోఠి క్లస్టర్ డాక్టర్ పద్మజ, యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డిలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 11 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం 14 రోజుల లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్–2024 నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈక్యాంపెయిన్‌లో ప్రధానంగా స్పర్శలేని రాగి రంగు, గోధుమ రంగు మచ్చలు, కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు, మొద్దు బారి ఉన్నట్లయితే కుష్టు వ్యాధిగా భావించి ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ నెల 24తో ఈ కుష్టువ్యాధి గుర్తింపు ఉద్యమం ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి ఎల్‌సీడీసీ అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు

అంబర్‌పేట సర్కిల్ సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్ పై చర్యలు తీసుకోవాలి

'ప్రజావాణి'లో ఫిర్యాదు చేసిన శివసేన నాయకుడు

అంబర్‌పేట, మార్చి 10 : అంబర్‌పేట సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో పని చేస్తు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సుదర్శన్ ప్రజావాణిలో సోమవారం డీసీ మారుతి దివాకర్‌కు ఫిర్యాదు చేశారు. సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తూ మహిళా కార్పొరేటర్ భర్తలతో లాలూచీ పడుతూ అవినీతికి పాల్పడుతున్నారని, అతనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

మెహిదీపట్నంలో..

మెహిదీపట్నం, మార్చి 11 : ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ సర్కిల్ –12 డిప్యూటీ కమిషనర్ సీహెచ్. నాగేశ్వర్ అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ సర్కిల్ –12 కార్యాలయంలో అధికారులు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌ల ప్రజలు పాల్గొన్నారు. రెండు ఫిర్యాదులు వచ్చాయని ,వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ అన్నారు.

రెండో విడత 'దళితబంధు' నిధులు విడుదల చేయాలి

దళితబంధు నిధులను విడుదల చేయాలని అమరవీరుల స్తూపం వద్ద నిరసన చేస్తున్న నాయకులు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 11 : లబ్ధిదారుల ఖాతాల్లో రెండవ విడత దళిత బంధు నిధులను జమ చేయాలని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు కోగిల మహేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బంధు లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ గన్‌పార్కులోని అమరవీరుల స్తూపం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాన్ని కొనసాగిస్తూ క్యాబినెట్‌లో స్పష్టత ఇస్తారని ఆశిస్తున్నామని, లేని పక్షంలో దళిత బంధు లబ్ధిదారులందరూ కార్యాచరణ సిద్ధం చేసుకుని ముందుకు సాగుతామని హెచ్చరించారు. రాష్ట్ర కన్వీనర్ చిట్టిమల్ల సమ్మయ్య, కో ఆర్డినేటర్ మడికొండ రమేశ్, కావేరి చిన్ని కృష్ణ, బి. శ్రీనివాస్, దేవయ్య, రాంబాబు, బాలనర్సు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట సర్కిల్ సెక్షన్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలి

అంబర్‌పేట, మార్చి 11 :అంబర్‌పేట సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో పని చేస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సుదర్శన్ ప్రజావాణిలో సోమవారం డీసీ మారుతి దివాకర్‌కు ఫిర్యాదు చేశారు.

సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తూ మహిళా కార్పొరేటర్ భర్తలతో లాలూచీ పడుతూ అవినీతికి పాల్పడుతున్నారని, అతనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

దుకాణాల కేటాయింపులో అవకతవకలపై ఫిర్యాదు

అబిడ్స్, మార్చి11:కోఠిలోని జీహెచ్ఎంసీ దుకాణాల కేటాయింపలో అవకతవకలు జరిగాయని, వీటిపై సరైన చర్యలు తీసుకోవాలంటూ గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ విషయమై ఆయన సోమవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి'లో అడిషనల్ కమిషనర్ రాధికకు ఫిర్యాదు చేశారు.

లింగ సమానత్వం పెంపొందించడంలో విద్యాసంస్థలు కీలకం

లింగ సమానత్వం పెంపొందించడంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అపోల్ హాస్పిటల్స్ ముఖ్య డైటిషియన్ డాక్టర్ కె.సౌమ్యజ్యోతి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో మహిళా దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సౌమ్యజ్యోతి హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో క్లినికల్ న్యూట్రిషన్ విభాగం ఫ్యాకల్టీ సీ.ఆర్.కీర్తన, బి.అనూష, విద్యా సంస్థల జాయింట్ డైరెక్టర్ రమణ కుమార్, డైరెక్టర్ ఎన్.రిషికాంత్, ప్రిన్సిపాల్ శేఖర్ మట్ట విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. – చిక్కడపల్లి,మార్చి 11

మహిళా సాధికారత బాల్యం నుంచే జరగాలి

మహిళా సాధికారిత బాల్యం నుంచే జరగాలని హిమయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జీవిఆర్ కరాటే అకాడమీలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మహాలక్ష్మి హాజరై మాట్లాడుతూ.. మహిళందరూ ఒకే తాటిపై ఉంటూ హక్కులు సాధించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మహిలా సెంట్రల్‌జైల్ హైదరాబాద్ జైలర్ ఎం.జ్యోతి, హైకోర్టు న్యాయవాది స్నేహ బోగ్లో, కాచిగూడ అడ్మిన్ ఎస్సై మేఘన, డాక్టర తార రాపర్తి, జీవిఆర్ కరాటే అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ అమృతారెడ్డి తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ,మార్చి 11

పుస్తకాల వితరణ

చిక్కడపల్లి,మార్చి 11: చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను తెలంగాణ వెటర్నరి యూనివర్సిటీ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి.దేవేంద్రరావు వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు పి.రాములు, తులసిరత్నం గార్ల జ్ఞాపకార్థం పుస్తకాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయం కార్యదర్శి పి.పద్మజ, గ్రేడ్–1 గ్రంథపాలకులు జి.మదన్ మోహన్ మాట్లాడారు. ఈ పుస్తకాలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఇరిగేషన్ అధికారి పి.వి.వి. సత్యనారాయణ, దుర్గా ప్రసాద్, గ్రూప్–1 అధికారుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి వెంకట్, వెంకటేశ్వర్‌రెడ్డి, సుఖేశ్, అమిషశర్మ, రామ్మోహన్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ప్రజలకు శాంతి భద్రతలను అందించడానికి పోలీసులు కృషి చేయాలని గోల్కొండ పోలీస్ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. సోమవారం సాయంత్రం గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోల్కొండ నుంచి సెవన్ టూంబ్స్ వరకు పోలీసులు అదనపు బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మంగళవారం నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని ఏసీపీ సయ్యద్ ఫయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ అదనపు ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎస్ఐలు వెంకటేశ్, గోపాల్, రఫీయుద్దీన్, శ్రీలత పాల్గొన్నారు. – మెహిదీపట్నం, మార్చి 11

తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం

నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ కింగ్ ప్యాలెస్‌లో సోమవారం తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం తలసేమియా సికిల్ సెల్ సొసైటీ(టీఎస్‌సీఎస్) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని ఎంఐఎం పార్టీ శాసన సభాపక్ష నేత, చాంద్రాయణ గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, టీఎస్‌సీఎస్ అధ్యక్షుడు చంద్రకాంత్ అగర్వాల్‌తో కలిసి ప్రారంభించారు. తలసేమియా రోగుల కోసం రక్తం సేకరించడం అభినందనీయమని అక్బరుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. –మెహిదీపట్నం,మార్చి 11

విద్యార్థిని అదృశ్యం

కాచిగూడ, మార్చి 11 : డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సుష్మ(19) అనే విద్యార్థి కోఠి ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ చదువుతూ ఇసామియాబజార్‌లో గల లేడీస్ హాస్టల్‌లో ఉంటుంది. ఈనెల 7వ తేదీన ఆ బాలిక తల్లి రోజి ఆమెను చూడటానికి వచ్చింది. కానీ అక్కడ సుష్మ కనిపించలేదు. ఆమె కోసం అంతటా వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో సోమవారం కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలి

చిక్కడపల్లి, మార్చి11: ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్ల ధనాన్ని తీసుకువచ్చి ప్రతి పేదవాడి అకౌంట్లలో రూ.15లక్షలు వేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన బీజేపీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధిచెబుతారని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్ అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే హుస్సేన్‌సాగర్‌లో వేసినట్టేనని ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్, తహసీల్దార్ తదితరులు

కాచిగూడ/గోల్నాక, మార్చి 11: పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో 35పేద కుటుంబాలకు రూ.1,00,116 చొప్పున రూ.35,04,060 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే కాలేరు, కాచిగూడ కార్పొరేటర్ ఉమ రమేశ్‌యాదవ్, హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణితో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనపై యావత్ ప్రజానీకం నీరాజనం పలుకుతున్నారన్నారు. దేశంలోనే 28 రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం చేయలేని సాహసాన్ని తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పేదల కోసం డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తూ, ఉచితంగా అందజేశాడన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మధు, కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, పి.సంతోశ్‌కుమార్, లక్ష్మణ్, సురేశ్ పాల్గొన్నారు.

గోల్నాకలో...

ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ వీరాబాయి, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తదితరులతో కలిసి 53 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు మంజూరైన దాదాపు రూ.53లక్షల విలువ గల చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ, మార్చి 11: గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పపడ్డ సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి(35) సోమవారం కాచిగూడ–విద్యానగర్ రైల్వేస్టేషన్‌ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

స్టాఫ్ నర్సులకు సన్మానం

నగరంలోని బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సిబ్బంది అందరూ కలిసి కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఉద్యోగం పొందిన స్టాఫ్ నర్స్‌లకు సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఠాకూర్, పీహెచ్ఎన్‌వి పద్మశ్రీ, ఏఎన్ ఎంలు పుష్ప, ప్రమీల, అయేషా, సలోమి, ఆశ కార్యకర్తలతోపాటు సిబ్బంది అన్నపూర్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు. –జూబ్లీహిల్స్, మార్చి 11

అద్దెపై లీజుకొరకు ప్రకటన

కాచిగూడలో గల శ్రీ తుల్జాభవన్ ధర్మశాల నందు గల షాపు నెం. 3–4–773 ను (3) సంవత్సరముల అద్దెపై లీజుకు ఇచ్చుటకు తేది: 27–03–2024 బుధవారం ఉ. 11.00 గంటలకు బహిరంగ వేలం జరుగును. వేలం పాటలో పాల్గొనదలచిన వారు రూ|| 50,000/–లు డిపాజిట్ ఒక గంట ముందు వరకు చెల్లించి బహిరంగ వేలం నందు పాల్గొనవచ్చును. వివరాలకు ధర్మశాల కార్యాలయములో సంప్రదించగలరు. ఫోన్ నం. 040–27568345.

ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ — ఎస్.అంజనారెడ్డి, కార్యనిర్వహణాధికారి

ప్రజలంతా మోదీ కుటుంబ సభ్యులే

అంబర్‌పేట, మార్చి 11 : నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చరిత్రాత్మకమైన నిర్ణయాలతో ప్రజల నుంచి బీజ